# నేను రాణిని—నీవు రాజువు.

బాలకవి అల్లమరాజు బ్రహ్మానందము.

అప్పాళ్ళోకల్లా సుందరుడు, నవనాగరీకుడు, శేముషీసింధువు, ఆంగ్లేయభాషా నైపుణి అతడొకడే. అతనిపేరు శ్రీపతి.

శ్రీపతికి స్నేహపాత్రుడు, సమవయస్కుడు సహపాఠి, తార్కికవేత్తయగు చిదానందమున్నాడు. చిదానందము కవికూడాను.

యిరువురకు అతిమైత్రి. వారిమైత్రిలో దాపరికము లేదు. రహస్యము లేదు, భిన్నము లేదు. వొకళ్ళై లోకానికి వప్పుతున్నారు. ప్రతిదినము యేదోవేళ వొకరి యింటికి వొకరు రాకుండా వుండలేకపోయేవారు. అంతియే వారి బంధుత్వము —అంతకన్నా కావలసిన దేమిటి !

చిదానందుని భార్య శ్రీ. కాపురమునకు వచ్చి నాల్గుమాసములయినది. శ్రీ శృంగారముల ప్రోవు, వొయ్యారములకుప్ప; ఆమె అత్తింటికివచ్చినప్పటినుండీ శ్రీపతిని యనేకసార్లు చూస్తూనే వుండేది. శ్రీపతి యప్పటప్పట పరస్పరంగా శ్రీని సహజదృష్టిని తిలకిస్తూండేవాడు. అప్పటి కంతియే వారిరువురకు సంబంధము.

శ్రీ గృహకృత్యముల నెరవేర్చుట ప్రారంభించినతోడనే యీడపడచగు రావమ్మ తనకూతురింటికి యేదో వంక కల్పించుకు దయచేసింది. నాటినుండి గృహభారమంతా తానే పూనింది శ్రీ. —లేకపోతే చేయవలసిన పనియేమిటీ?—

సమస్తవిషయములలోను తనసామర్థ్యమును బోధపరుస్తోంది. గృహాలంకారిణియై జీవనము గడపుతోంది. స్వజాతివారలకు క్షమ, చాతుర్యము సౌందర్యము, శుద్ధాంతవాసము నావలె నభ్యసింపవలెనని తెలియజెపుతోండేది. చిదానందమింటికి శ్రీపతితప్ప మరెవరూ వచ్చునవసరము లేదు. శ్రీపతి చిదానందము గృహమందు లేనప్పుడేనా వస్తే ఆమెకనబడకనే కబురుచెప్పేది "లేరని" శ్రీపతి మారుమాటలేకుండా వెళ్ళేవాడు.

యిట్లా "ఉన్నాడా? అన్నప్రశ్నకు ఉన్నారు-లేరు-అను సమాధానం నిత్యం శ్రీపతికి శ్రీ యేయొసంగు నవసరము సంభవించుటచేత క్రమముగా శ్రీపతి కనుమరుగులో నుండు" శ్రీ స్పృక్పృథంలో నిలబడవలసి వస్తూండేది. నిలబడి ముఖాముఖి ప్రత్యుత్తరాలొసగేది.

—ఒకపరిచూచినది రెండవమారు గాంచుటకు చులకనకదా?—

ఒకనాడు నేనకాలనిర్ణయ పట్టికప్రకారము చిదానందుని యిల్లుచేరాడు; యథాప్రకారం ప్రశ్నోత్తరమాల యేర్పడుతుందనుకొని శ్రీపతి తలుపువేసియున్నది. చిదానందం! అనిపిల్చాడు వెంటనే లోనుండి "వూళ్ళోలేరు; యింకోమాటన్నండంది ! అన్న విశేషణంతోకూడా జవాబు వినవచ్చినది. శ్రీపతి అడుగు కదల్చలేదు. శ్రీ తలుపు తెరచి "దాసీచిన్నమ్మను రాత్రియిచ్చటపడుకుండుటకు రావలసిందిగా కబురుపంపమని మిమ్ముల నడుగమని వెళ్ళారుఅంది. శ్రీపతివూ! యని వొత్తిగిలి పోయాడు.

అదే తొలిసారి శ్రీపతి శ్రీని పూర్తావలోకనం గావించుట. శ్రీపతి వెళ్ళిపోవుచుండగా ఆదిన మెందుచేతనో యతనిని కళ్ళారగాంచ వాంఛపుట్టింది శ్రీకి. అదేరీతి కనుగొనుటనే దృష్టిమార్గంలో అగోచరుడయ్యాడు శ్రీపతి. యేలనో నవ్వుకొని లోనికరిగింది శ్రీ.—చూపులోనిదే సమస్తము—

కొన్నిరోజులు మధ్యన గడచెను. శ్రీపతి శ్రీని విలోకించినపుడల్లా ఆతురత, శోకవిధము గాఢప్రేమ ప్రదర్శించేది. అతడేదో సమాధానం

చెప్పుకొనేవాడు మనస్సుకు.

రెండవతూరి శ్రీముఖ సౌందర్యాన్ని చూచు భాగ్యం లభించింది. కానిఆమెమందహాసమునే గావించి తలుపుతీసి యేతెంచెనుగాని శ్రీపతి ప్రశ్నకు జవాబైనా చెప్పలేదు. ఇంక శ్రీపతి అక్కడుంటే లాభంలేదనుకొని యిదియొకవిధమగు ప్రేమగా భావించివెళ్ళిపోయాడు.

మరునాడు శ్రీపతి రెండుగంటలకే చిదానందునికై వచ్చుచుండ చిదానందమప్పుడే "జాగ్రత తలుపువేసుకో" యనిస్వగృహ సోపానములపై నుండి చెప్పిన శ్రీపతిచూచి యెదురు నడచాడు. మిత్రద్వంద్వ మిరువురు యేదోకొంత తడవు మాట్లాడి నడుస్తూ వీధిచివరను విడిపోయారు.

నాల్గు ఘంటలు కావచ్చినది. శ్రీపతియింటికి చిదానంద మేదో కార్యార్థమే తెంచి తనయింటికి శ్రీపతిని తోడ్కొనివెళ్ళెను. శ్రీ యింటికడ లేదు. శ్రీని బిలుచుటకై చిదానంద మేగెను, శ్రీపతిని కూర్చుండబెట్టి.

చిదానంద మెటుబోయెనో కాని శ్రీ వెంటనే యిలుజేరింది. శ్రీపతి ప్రత్యక్షమయాడు. ముదాననముతో శ్రీ ముద్దుబలుకులు వెలయించి వొక్కకోరిక కోరినది. శ్రీపతి నెరవేర్చుదునని వాగ్దత్తము చేశాడు.

శ్రీపతి యిప్పుడు వొంటరిగా నున్నాడు. చిదానందము తీవ్రతతో లోనికివచ్చి శ్రీని జూచి మిత్రునితో ఫలహారము చేయవలయునని హెచ్చరించెను శ్రీతత్కార్య మతిచతురతతో నిర్వర్తించింది.—ఆనాడే చిదానందమునకు శ్రీపతికి రహస్య మేర్పడుటకు సుముహూర్తము—

"చిదానందం !"

"............"

"చిదానందం !!"

"యెవరు ?"

"............"



తలుపు తెరచింది శ్రీ. శ్రీపతి యెదుటనున్నాడు. నూతన యొయ్యారంతో సిగ్గునభినయించి "లోనికిరండి !" అంది శ్రీ. ధైర్యంగా "చిదానందం !"... : "చిదానందం !" అంటు పిలుస్తూ లోనికివెళ్లాడు శ్రీపతి. నిరుత్తరం—నిశ్శబ్దం—. వెనుకనుండి శ్రీ తలుపుబిగించి చెంగు సర్దుకొని సర్దుకొన్నది స్థలాంతరమునకు మారుస్తు నవ్వుకొనుచు శ్రీపతి లోనుండి నిరాశతో బయటకు వస్తోంటే యెదురుకుంది. శ్రీపతి నివ్వెరపడ్డాడు.

"నేనడిగినది మరచారా ?"

"యేమటది ?"

"బహువ్యాపకులు మీకు జ్ఞాపకమా ?"

"...—ఓ! అదియా జ్ఞప్తిలోనున్నది"

"మరియెప్పటికి ?"

"సాయంత్రము" ……"చిదానందమేడీ ?"

అంత కంగారేల ? రాత్రికి వచ్చేనరు. ఆయ నక్కలేక పోయినచో నుండగూడదా యిట అంటు శ్రీ వెళ్లువిరచుచు కోమల బాహువల్లరులచే నాహ్వానించింది శ్రీపతిని. శ్రీపతికంపి తాంగుడై కదలలేదు. శ్రీ "యింతటికన్నా మించిన పుణ్యకార్యం మెప్పుడైనను చేయగలరా ?" అంటు శ్రీపతికరము పట్టుకొంది. శ్రీపతి నిశ్చేష్టుడై పరివరాభ్యావతారము దాల్చి తగదు— కూడదు— సరే— కాదు యని యేదో యొకటి తేగించి చెప్పలేక నిలబడినచోటనే నిలబడిపోయాడు. మనస్సు వా యుష్పహానములపై ప్రయాణం చేస్తోంది. హృదయం గట్టిగా కొట్టుకొంటోంది. కాను క్రోధ మదములు యేకీభవించి కిం?— క్యా!— వాట్? అంటు మెదుర్కొంటున్నాయి. శ్రీ కూడ యట్లే నిలుచును పోయింది.

మారుతము జంఝూమారుతమైయింది. పక్షులు కోలాహలంగా కూస్తున్నాయి. సూర్య భగవానుడు "నేనూ అందుకొరకే పోవుచుంటిని" అని పల్కుచు నపరాద్రి కేగుచున్నాడు. శ్రీ "యెంతసేపిట్లా నిరీక్షించుట" యని భావించి సన్నగా చూపులు నిగుడించి వాక్కు దీర్ఘోచ్ఛ్వాసము గావించి మెల్లగా ముందునకు రెండడుగులు శబ్దరాహిత్యంగా వేసింది, శ్రీపతి హస్తము పట్టుకొనియె. శ్రీ శ్రీపతి యాచరింపనున్న కార్యమునకు మార్గదర్శిగా నడుస్తోంది. "ఆఁ, ఊఁ" అనకుండా శ్రీపతి శ్రీ ననుసరించియే పోవుచుండెను. అట్లా నడపించి నడపించి శయనాగారములో స్త్రీయతల్ప మధిష్టించి చిరునవ్వు నవ్వింది శ్రీ. శ్రీపతి సంకోచస్వాంతుడై నాలుక చివరనుండి "మనకొప్పదేమో ?......వరుస కాదేమో ? ......ద్రోహమేమో ?......ప్రపంచబాహ్యులగుదుమేమో ? అంటు యేమేమో వదించాదు; తన్మయావస్థలో. శ్రీకి యేమియు వినబకుట లేదు. తన్నుతానే మరచి "నాకంటికి నీవు తప్ప తదితరమేమియు కనబడుటలేదు. నీవూ నేనే యీలోకమందుంటిమి. మనమే దీనికంతయు కర్తలము. మనమిందుకొరకే పుట్టితిమి. నేను రాణిని



—నీవు రాజువు—యీ రాజ్యానికి పూర్ణాధికారిణిని నేనే. ఆలశింపకు ఆశాభంగము. రాజ్యచ్యుతి ప్రాప్తిస్తుంది అంటు శ్రీపతిని బంధించింది శ్రీ. శ్రీపతి క్రొత్తమార్గము పట్టి, క్రొత్తయాలోచనపొంది నెమ్మికనబరచు నేత్రములతో వెర్రిగ నవ్వాడు. శ్రీ నేను రాణినంటు ప్రపంచమే మరచి శ్రీపతిని ఆచ్ఛాదించి స్వేచ్ఛగా, నిరాటంకముగా సాహసౌదార్యగుణాలతో పరిపాలింపుము నీవు రాజువై యని మేలికొలిపింది. శ్రీపతి.............."

"శ్రీపతి నేటికి శ్రీపతి యయ్యాడా?..."

"సందేహమా ? శ్రీ నీవశమైనది. నేను రాణిని—నీవురాజువు—మనరాజ్యమేయిది—

"..............."

—కథలు కల్లలుగావు.—

404